జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 13 | జనవరి | 2026 ◆ పేజీలు : 6






## సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా ముగ్గులు



### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.

**కల్లూరు జనవరి 12 ప్రజా జ్యోతి:** మన సంస్కృతి సాంప్రదాయాలను రంగుల ముగ్గుల కళాకృతుల రూపంలో అలంకరించిన మహిళా మణులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అభిన ందించారు. కల్లూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మున్సిపల్ కమిషనర్ మేదూరి రామ చంద్ర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందించిన అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ

మిగతా 2 లో...



- చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల
- రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలి
- భూసారం కాపాడుకో వడం ప్రతి రైతు బాధ్యత


# సాగు ఖర్చులు తగ్గుతూ ... రైతులకు ఆదాయం పెరగాలి.

**రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెం, ప్రజా జ్యోతి:** సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో

మిగతా 2 లో...

## మధిర అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్...



- 15 కోట్లు రిలీజ్, మరో 25 కోట్లు హామీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో అభివృద్ధి పథంలో ఉరకలేస్తున్న మధిర అభివృద్ధి

**మధిర ప్రజా జ్యోతి:** మధిర పట్టణ అభివృద్ధికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో గణనీయమైన ముందడుగు పడింది. మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తొలి విడతగా 15 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ, రానున్న రెండు రోజుల్లో మరొక 25 కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు డిప్యూటీ సీఎం స్పష్టం చేయడం మధిర ప్రజల్లో ఆశలు నింపింది.మధిర మున్సిపాలిటీ డెవలపింగ్ కమిటీ నిర్వహించిన సర్వేల ఆధారంగా 22 వార్డుల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ సీఎంకు వివరించగా, వాటిపై భట్టి సానుకూలంగా స్పందించి తక్షణమే అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు సమాచారం.ప్రత్యేకంగా పట్టణంలో అత్యధికంగా అభివృద్ధి చెందాల్సిన వార్డులు గా 1 5, 8, 9, 10వ వార్డులను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.మధిర అభివృద్ధి విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చూపుతున్న చొరవ అభినందనీయం. మున్సిపాలిటీ డెవలపింగ్ కమిటీ సర్వేల్లో

మిగతా 2 లో...

## శిశువుకు తల్లిపాలు చాలా ముఖ్యం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తల్లి ప్రసవించగానే పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లి పాలు ఇవ్వడం అత్యంత ముఖ్యం. దీనివల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి లభిస్తుంది.ముర్రుపాల ప్రాముఖ్యత ప్రసవం తర్వాత వచ్చే మొదటి పాలు (ముర్రుపాలు) బిడ్డకు తొలి టీకా వంటివి. వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ పారబోయకూడదు. పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. కనీసం మంచినీళ్లు కూడా అవసరం లేదు.

**సంపూర్ణ ఆహారం...**

తల్లిపాలలో బిడ్డకు కావలసిన విటమిన్లు,ప్రోటీన్లు మరియు ఖనిజ లవణాలు సరైన మోతాదులో ఉంటాయి.మెదడు వికాసం తల్లిపాలు తాగే పిల్లల్లో మెదడు ఎదుగుదల చురుగ్గా ఉండి,భవిష్యత్తులో మేధోశక్తి పెరుగుతుందని డాక్టర్ ప్రదీప్ పేర్కొన్నారు.వ్యాధి నిరోధక శక్తి: డయేరియా, నిమోనియా వంటి ప్రమాదకర వ్యాధుల నుండి తల్లిపాలు బిడ్డను రక్షిస్తాయి.

**తల్లికి ప్రయోజనాలు...**

బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా గర్భాశయ క్యాన్సర్,

- బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే అమృతం
- డాక్టర్ కూరపాటి ప్రదీప్
- పుట్టిన బిడ్డకు తక్షణమే పాలు పట్టాలి

మిగతా 2 లో...

## పోలీసులకు లొంగిపోయిన హంతకులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక 09.01.2026 న సాయంత్రం సుమారు 09:50 నిమిషముల సమయంలో మోడం ప్రమీల అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో నరికి హత్య చేశారు. దీనికి సంబంధించి మృతురాలి తమ్ముడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. మర్డర్ కు సంబంధించి పూర్తి విచారణ చేసిన అనంతరం సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకి




నేను మా సిబ్బంది టాటా షోరూం వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు యూనికాన్ మోటార్ సైకిల్ పై వస్తూ పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా

మిగతా 2 లో...

## శిశువుకు తల్లిపాల చాలా ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి...)

రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.బరువు నియంత్రణ తల్లిపాలు తాగే పిల్లలు భవిష్యత్తులో అధిక బరువు బారిన పడే అవకాశం తక్కువగా ఉంటుంది.ఆర్థిక పొదుపు బయట దొరికే డబ్బా పాలు ఖర్చుతో కూడుకున్నవి,అపరిశుభ్రంగా ఉండే అవకాశం ఉంది. తల్లిపాలే సురక్షితం.అనుబంధం పాలివ్వడం వల్ల తల్లికి, బిడ్డకు మధ్య భావోద్వేగ అనుబంధం బలపడుతుంది.డాక్టర్ సూచన బయట దొరికే పౌడర్ పాలు, తేనె లేదా పంచదార నీళ్లు బిడ్డకు అస్సలు ఇవ్వకూడదని డాక్టర్ హెచ్చరించారు.పాలిచ్చే సమయంలో తల్లి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,పౌష్టికాహారం తీసుకోవడం చాలా అవసరమని ఆరోగ్యవంతమైన సమాజం కావాలంటే,ఆరోగ్యవంతమైన శిశువులు ఉండాలి. దానికి పునాది తల్లిపాలే అని డాక్టర్ కూరపాటి ప్రదీప్ తెలియజేశారు.

## సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా ముగ్గులు



(మొదటి పేజీ తరువాయి...)

మన సంస్కృతి, సాంప్రదాయాలను ఆచార, వ్యవహారాలను మహిళలు ముగ్గుల రూపంలో ప్రదర్శించి ప్రతిభను చాటారన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన భోగిమంటల కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల విజేతలను ఎంపిక చేసే న్యాయ నిర్ణయతలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మిట్టపల్లి శ్రీదేవి, చావా శిరీష, బిందుప్రియ, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర చౌదరి, కల్లూరు మండల సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్...

(మొదటి పేజీ తరువాయి...)

బయటపడిన 22 వార్డుల సమస్యలను వివరించగానే వెంటనే స్పందించి 15 కోట్లు విడుదల చేయడం, మరో 25 కోట్లకు హామీ ఇవ్వడం ఆయన ప్రజాపక్షపాతానికి నిదర్శనం. మధిరను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలనే భట్టి సంకల్పానికి మధిర ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు.అదే విధంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిర్ణయంతో మధిరలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు ఊపొచ్చిందని, ఇకపై రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు.మొత్తంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో మధిర పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం



**నేలకొండపల్లి, జులై 12 ప్రజా జ్యోతి:** నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని చెరువుమాదారంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఆయన దేశభక్తి, సేవా గుణం ను ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఆయన బోధనలు నేటి యువత లో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. యువత సమాజంలో గుర్తింపు పొందేందుకు మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, గెల్లా నాగసాయి, జెల్లా సురేష్, కొదమగుండ్ల స్వామిదాసు, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# సాగు ఖర్చులు తగ్గుతూ రైతులకు ఆదాయం పెరగాలి.





(మొదటి పేజీ తరువాయి...)

గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు.మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితిల గురించి రైతులు తెలుసుకోవాలని అన్నారు. సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800, యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కు లొంగిపోయిన హంతకులు

(మొదటి పేజీ తరువాయి...)

మేము వారిని పట్టుకుని విచారించగా ప్రమీలని మేమే చంపినామని అంగీకరించినారు.మొదటి ముద్దాయి శ్రవణ్ పాల్వంచ పట్టణం లోని చాకలి బజార్. 2016వ సంవత్సరంలో మృతురాలు, మృతురాలి భర్త నరసింహారావు లు మొదటి ముద్దాయి శ్రవణ్ ఇంట్లో అద్దెకు ఉండేవారు. తర్వాత ఇద్దరి మధ్య మనస్పర్ధలు ఏర్పడి విడిపోయినారు. మృతురాలు ప్రమీల భద్రాచలం వెళ్లి అక్కడ బాల దుర్గ టాప్ ఇన్ టౌన్ బట్టల దుకాణంలో పనిచేస్తూ ఉండేది.అప్పటినుంచి మృతురాలికి ముద్దాయి శ్రవణ్ తో పరిచయం ఉంది. 2025 సంవత్సరంలో మృతురాలు తనతో పని చేసే కృష్ణ అనే వ్యక్తి వద్ద నుండి ముద్దాయి శ్రవణ్ కి ఒక లక్ష రూపాయలు అప్పుగా ఇప్పించినది. కానీ శ్రవణ్ లక్ష రూపాయలని తిరిగి ఇవ్వకపోవడం వల్ల, మృతురాలు శ్రవణ్ ని డబ్బుల కోసం అడుగుతూ ఉండేది. ఇలా మృతురాలు, శ్రవణ్ మధ్య మనస్పర్ధలు పెరిగినాయి. శ్రవణ్ మృతురాలిని టార్చర్ పెట్టడం ప్రారంభించాడు. అప్పుడు మృతురాలు ప్రమీల ముద్దాయి శ్రావణ్ కి తెలియకుండా ఖమ్మం వచ్చి లిల్లీస్ క్లాస్ షోరూమ్ లో పని చేస్తూ మేదర బజార్ లో ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ జీవనం సాగిస్తుంది.అయిన కూడా శ్రవణ్ తను ఖమ్మంలో పనిచేసే షాపు ,తను అద్దెకు ఉండే ఇంటి అడ్రస్ కనుక్కొని తనను వేధించడం ప్రారంభించాడు. మృతురాలు ఇక తన తో మాట్లాడడం లేదు తన ఫోను లిఫ్ట్ చేయడం లేదు. తన భర్తకి దగ్గర అవుతుందని భావించి తనని ఎలాగైనా చంపాలని ఖమ్మం వచ్చి తను ఇంటి నుంచి షాపుకు వచ్చే మార్గం షాపు నుంచి ఇంటికి వెళ్లే మార్గంలో రెక్కీ చేసి ఉంచుకున్నాడు. కానీ తను ఒక్కడే మృతురాలని చంపలేనని భావించి, తన భార్య అన్న ఆయన గడిదాసు రాజేష్‌తో మృతురాలు ప్రమీల వల్ల మా సంసారంలో గొడవలు వస్తున్నాయి తను లేకపోతే మేము సంతోషంగా ఉంటామని అతనికి చెప్పి అతని ఒప్పించి మర్డర్ కి ప్లాన్ చేసినారు.09.01.2026 న సాయంత్రం ఒక హ్యాండ్ బ్యాగ్ లో చెట్లను నరికే పెద్ద కత్తిని, ఒక జత బట్టలని పెట్టుకొని ఐదున్నర గంటలకి ముద్దాయిలు ఇద్దరు కలిసి యూనికాన్ బైక్ పై పాల్వంచ నుంచి ఖమ్మం వచ్చారు. మృతురాలి కోసం లిల్లీస్ షోరూం వద్ద వేచి ఉండగా రాత్రి 9:30 గంటలకు మృతురాలు షాపు నుంచి బయటికి వచ్చి జీవి మాల్ సందు నుంచి వెళ్తుండగా, దర్గా సమీపంలోకి వచ్చేసరికి ముద్దాయిలు ఇద్దరు వెనకనుంచి వచ్చి మృతురాలి ముందు వెహికల్ ఆపి, మొదటి ముద్దాయి ఆమెను పట్టుకోగా రెండవ ముద్దాయి తమతో తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మరణించినది.మొదటి ముద్దాయి మృతురాలి ఐడెంటిటీ తెలవకుండా ఉండేందుకు అక్కడే ఉన్న మృతురాలి ఐడి కార్డు, స్మార్ట్ వాచ్ ని తనతో తీసుకొని వెళ్ళాడు.ముద్దాయిలిద్దరూ పారిపోతూ రక్తపు మరకలు ఉన్న బట్టలని, కత్తిని, మృతురాలి ఐడెంటిటీ కార్డు, స్మార్ట్ వాచ్ ని తమ బ్యాగులో పెట్టి దానిని మార్గమధ్యంలో చెట్ల పొదలలో దాసినారు. ఈరోజు ముద్దాయిలు ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మృతురాలని చంపడానికి ఉపయోగించిన కత్తిని,రక్తం మరకలు గల బట్టలని,మృతురాలి ఐడి కార్డు, స్మార్ట్ వాచ్ ని స్వాధీన పరుచుకోవడం జరిగింది. ముద్దాయిలు ఇద్దరినీ కోర్టులో ఆధారపరచడం జరుగుతుంది. ముద్దాయిల వివరలు: ఎ 1 బొమ్మ శ్రావణ్ కుమార్ తండ్రి వీరన్న, 38సం.లు, గ్రామం చాకలి బజార్, సబ్ స్టేషన్ రోడ్,పాల్వంచ,ఎ 2 గడిదాసి రాజేష్ తండ్రి శ్రీనివాస్, 36సం.లు,రామవరం,కొత్తగూడెం.హత్య కేసును చేదించిన ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సై రామకృష్ణ, ఎస్సై అనిల్,కానిస్టేబుల్ హుస్సేన్, గౌస్ పాషా లనుఅధికారులు అభినందించడం జరిగింది.

## పేదల ఇళ్లలో వెలుగులు అందించేందుకు గృహజ్యోతి

♦ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు



**నేలకొండపల్లి, జనవరి 12 ప్రజా జ్యోతి:** పేదల ఇళ్లలో వెలుగులు నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం గృహా జ్యోతి పధకం ను ప్రవేశపెట్టినట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలంలోని కొత్తకొత్తూరు లో వల్లాల కవిత అనే లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ మంజూరు పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటీకీ పేదలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కు ఉన్న దృడమైన నిబద్ధత కు స్పష్టమైన నిదర్శమని అన్నారు. వ్యవసాయ రంగం ను మరింత బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీ ఇంటా వెలుగులు నింపాలనే లక్ష్యం తోనే ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లుతెలిపారు.మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో పాలేరు లో అభివృద్ధి తో పాటు పలు సంక్షేమ పధకాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, విద్యుత్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి రవి, పైనంపల్లి సోసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లిఖార్జునరావు, సిబ్బంది రమేష్, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కొత్త కియా సెల్టోస్ కార్ ను ఆవిష్కరించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి






- అత్యాధునిక హంగు లున్న ఈ మోడల్ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించిన రామసహాయం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం నగరం లోని గోపాలపురం వద్ద గల ఆటోమోటివ్ కియా షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సేల్స్ జనరల్ మేనేజర్ కే.శ్రీనివాస్, సర్వీస్ మేనేజర్లు వెంకటకృష్ణ,పవన్ ఈ వాహన ప్రత్యేకతలను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ మిడ్ సైజ్ ఎస్ యూవీ సెగ్మెంట్లో మంచి ఇంటీరియర్, ఎక్స్ టీరియర్లతో పనోరమిక్ సన్ రూఫ్ తో ఎంతో ఆకర్షణీయంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కియా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ మన రహదారులకు తగినట్లుగా మోడల్ రూపకల్పన జరిగిందని, బోల్డ్ స్టైలింగ్, వెర్సెటల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని షోరూం సిబ్బంది ఘనంగా సత్కరించగా సెల్టోస్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

- మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్



**సత్తుపల్లి జనవరి 12(ప్రజా జ్యోతి):** మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపుడి మహేష్ పట్టణంలోని 2వ వార్డ్ లో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సూచన మేరకు ఇంటింటికి తిరిగి,ఓటర్లతో ముఖాముఖి గా సోమవారం మాట్లాడినారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాధురి మధు,అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వత నేని వేణు,పుచ్చ వెంకటేశ్వర రావు,అక్షింతల చంటి,మానుకోట జీవన్ తదితరులున్నారు.

## గాలి పతంగుల సాపులను పరిశీలించిన ఎస్సై



**కారేపల్లి, జనవరి 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం గాలిపతంగుల షాపులను ఎస్ఐ బైరు గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి పతంగులకు వాడే దారము ఎంతో ప్రమాదకరమైన మాంజాను చైనా దేశం నుంచి వస్తుంది, ఆధారము ఇనప తీగ కంటే ప్రమాదకరమైనది. ఆ మాంజ తెలిసి తెలియక యువత ఉపయోగించడం వల్ల తోటి మనుషులకు మెడకు చేతులకు తగిలి ప్రాణాలు పోతున్నాయి. ఈ ప్రాణాంతకమైన మాంజాని ప్రభుత్వం నిషేధించింది, ఈ మాంజాని ఎవరైనా అమ్మిన, వాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## అయినంపూడి అక్కమ్మ కుటుంబానికి మట్టా నివాళి



**సత్తుపల్లి జనవరి 12(ప్రజా జ్యోతి):** పట్టణంలోని అంబేద్కర్ కాలనీ కిచెందిన అయినంపూడి అక్కమ్మ ఇటీవల మృతిచెందినారు. సోమవారం ఆమె దశదిన కర్మ కావటంతో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల కృష్ణయ్య, గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,అంబేద్కర్ నగరవాసులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## టేకులగూడెంలో టోర్నమెంట్

**కారేపల్లి, జనవరి 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని టేకులగూడెం గ్రామపంచాయతీలో సంక్రాంతి పండగ సందర్భంగా సర్పంచ్ గుమ్మడి సందీప్ గ్రామస్థాయి ఆటల పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువతకు క్రీడాల వలన మానసిక ఉస్తాహం,ఉల్లాసం,శారీరిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, స్నేహభావం, ఒత్తిడి తగ్గడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, వడ్డే వెంకటేశ్వర్లు, గుమ్మడి ఎర్రయ్య గ్రామ క్రీడాకారులు కనకరాజు, ప్రకాష్, జోగ రవి, పాయం కృష్ణ, పాయం రవి, మూతి మధు, గుమ్మడి కిరణ్, పాయం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శత వసంతాల సభకు భారీగా తరలిరండి: పుచ్చకాయల శ్రీనివాసరావు



**కారేపల్లి, జనవరి 12, ప్రజా జ్యోతి:** శతవసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం సింగరేణి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్న నేపథ్యంలో బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరారు. 1925 కాన్పూర్లో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అండగా నిలుస్తూ విద్యార్థి యువజన కార్మిక రైతు ప్రజా కళాకారులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ అని అన్నారు . ఈ సభను విజయవంతం చేసేందుకు మండల పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సంతూర్ వారి సౌజన్యంతో




**నేలకొండపల్లి, జనవరి 12 ప్రజా జ్యోతి:** నెలకొండపల్లి మండల కేంద్రంలోని రావి గూడెం గ్రామంలో సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సమితి సహకారంతో ఈరోజు రాయి గూడెం గ్రామంలో రంగోలి పోటీలు నిర్వహించడం జరిగినది ఈ ముగ్గులపోటీలకు 80 మంది మహిళలు పాల్గొన్నారు మొదటి బహుమతి మరియు ద్వితీయ బహుమతి మరియు తృతీయ బహుమతులు మరియు కన్సోలేషన్ బహుమతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంతూర్ వారి తరఫున బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సంతూర్ సోప్స్ డిస్ట్రిబ్యూటర్ మాటూరి సుబ్రహ్మణ్యం మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు రాయి గూడెం సర్పంచ్ బోయిన వేణు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం వివేకానందుడు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వివేకానందుడు యువతకు ఆదర్శమని వివేకానందుని బోధనలు పాటించిన యువత మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదుగుతారని తెలుపుతూ బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానంద సూక్తులు గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద మానవుడు తన అంతరాత్మను తెలుసుకొని ఆత్మజ్ఞాని అవ్వాలని అంతర్ముకుడైన మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడని బోధించారని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరిఅన్నారు. భారత జాతి గర్వించదగిన వ్యక్తి స్వామి వివేకానంద విశ్వమత మహాసభలకు హాజరై భారత దేశ సనాతన ధర్మానికి ప్రతినిధిగా విశ్వ వేదిక పైన భారత దేశ కీర్తి పతాకను ఎగరవేసిన మహనీయుడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివేకానంద నుండి నేర్చుకోవలసిన విషయాలు విద్యార్థి దశ నుండే తెలుసుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాతర్లపాడు స్టేజీ దగ్గరలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం



**తిరుమలాయపాలెం జనవరి 12ప్రజా జ్యోతి:**తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజీ దగ్గరలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభంవరంగల్–ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న పాతర్లపాడు స్టేజీ కి దగ్గర లో విద్యుత్ స్తంభం విరిగి ప్రమాదకర స్థితిలో ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి సంబంధించిన విద్యుత్ తీగలు కిందకు వాలిపోవడంతో ఎటువంటి ప్రమాదం జరిగినా జరుగవచ్చని వారు చెబుతున్నారు.ఈ మార్గం మీదుగా గొర్ల కాపర్లు, పశువుల కాపర్లు తరచుగా సంచరిస్తుంటారు. అలాగే పశువులు, మూగజంతువులు రోడ్డు దాటే సమయంలో విద్యుత్ తీగలను తాకే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వారు పేర్కొన్నారు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పలు అంగనవాడిలలో ఏకరూప దుస్తుల పంపిణీ

- సూపర్వైజర్ టి. గీతాబాయి.





**కారేపల్లి, జనవరి 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలోని అంగన్వాడి సెంటర్లలో ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు సూపర్వైజర్ టి. గీతాబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమాణిక్యరం 1, మాణికార్యం 2, కొమ్ముగూడెం అంగన్వాడి సెంటర్ ల నందు పిల్లలకి సర్పంచ్ లు ఈసాల అలివేలు మంగ, కల్తీ భద్రయ్యల ఆధ్వర్యంలో ఏకరూప యూనిఫామ్ లు ఇప్పించడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో బరువు తక్కువ ఉన్న పిల్లలని పల్లె దవాఖానాలో ఆరోగ్య పరీక్షలు చేయించి అతి తక్కువ బరువుగా ఉన్న పిల్లల్ని ఎన్ఆర్సికి ఖమ్మం పంపించి వారికి మంచి ఆహారం మందులు ఇప్పించడం జరుగుతుంది, అంగన్వాడి కేంద్రాల్లో బరువు తక్కువ ఉన్న పిల్లలకి బాలమృతం ప్లస్ ఫుడ్డు ఇవ్వటం జరుగుతుంది. బాలామృతం ప్లస్ పిల్లలకు తినిపించడం వల్ల పిల్లలు బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఉగ్గ భద్రమ్మ , తల్లులు ,గ్రామస్తులు అంగన్వాడి టీచర్లు ఆరెం. సరిత కురసం. కృష్ణకుమారి, అజ్మీర .ఉమాదేవి ఆయా, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఖమ్మం సారధి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారీకంగా కారం,పిండీ మిల్లు నడుపుతున్నారని,దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే.వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని,వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ పరిధిలోని ఓటర్ల జాబితా సిద్ధం



**ఖమ్మం – వైరా జనవరి 12 ప్రజా జ్యోతి :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు సంబంధించిన ఓటర్ల జాబితా సోమవారం మున్సిపల్ కమిషనర్ గురు లింగం విడుదల చేశారు. ఒక్కో వార్డులో మహిళలు, పురుషుల సంఖ్యను తెలియజేస్తూ, ఓటర్ల సంఖ్య జాబితా విడుదల చేయడం జరిగింది. 1,వ వార్డ్ 1307 2వ వార్డ్ లో 1213 3వ, వార్డులో 1278 4వ వార్డ్ లో 1030 5వ వార్డులో 1250 6వ వార్డులో 1177 7వ వార్డులో 1071, 8వ వార్డులో 1368, 9వ వార్డులో 1520, 10వ వార్డులో 1297, 11 వ వార్డులో 1333 12వ వార్డులో 1007, 13వ వార్డులో 11:31 14వ వార్డులో 1503 15వ వార్డ్1304 16వ వార్డులో 1250 17వ వార్డులో 1066 18 వ వార్డులో 1382 19 వ వార్డు 1089 20, వ వార్డ్ 1113 ఈ సంఖ్య జాబితాను కార్యాలయం ముందు జాబితా పత్రాలు చూపిస్తూ విడుదల చేశారు. జాబితా ప్రతులను కలెక్టరేట్, ఎంపిడిఓ, తాసిల్దార్ మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఉంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు హౌసింగ్, ఏఈ ప్రదీప్, మేనేజర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ ను పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల నివారణ

- మధిర టౌన్ ఎస్ఐ కిషోర్

**మధిర ప్రజా జ్యోతి :**మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ CI రమేష్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని టౌన్ ఎస్ఐ కిషోర్ వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. దీనిలోని భాగంగా మధిర RV కాంప్లెక్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై కిషోర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని , మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు మైనర్లకు వాహనాలు ఎవరు ఆదోని తల్లిదండ్రులను కోరారు. ఈ సంక్రాంతి సెలవుల కారణంగా మైనర్ లు ఇష్టానుసారం ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలతో పాటు ఫైన్ విధించడం జరుగుతుందని వారు తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, బ్లూ కోర్ట్ సిబ్బంది ప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.



## ఖమ్మం బస్టాండ్ లో సంక్రాంతి సందడి

- సంక్రాంతి వేళ పల్లెబాట పట్టిన జనం
- ఖమ్మం బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ పండుగను తమ సొంత ఊర్లలో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలనే ఆకాంక్షతో ప్రజలు పెద్ద ఎత్తున పల్లె బాట పట్టారు.నగరాల్లో చదువుకుంటున్న విద్యార్థులు,ఉద్యోగస్తులు,వ్యాపారులు అంతా తమ స్వగ్రామాలకు బయలుదేరడంతో ఖమ్మం నగరంలోని బస్టాండ్ ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసిపోయింది.కలకలాడుతున్న బస్టాండ్ ఖమ్మం నగరంలోని ప్రధాన బస్టాండ్ ఉదయం నుండే ప్రయాణికులతో కోలాహలంగా మారింది. ప్లాట్‌ఫారమ్‌లన్నీ జనంతో నిండిపోయి పండుగ వాతావరణం కనిపిస్తోంది. పల్లెలకు పయనం ప్రధానంగా ఖమ్మం నుండి సత్తుపల్లి, మధిర,కొత్తగూడెం, భద్రాచలం వంటి ప్రాంతాలకు వెళ్లే బస్సులు నిండిపోయి కనిపిస్తున్నాయి.ప్రత్యేక బస్సులు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ యాజమాన్యం అదనపు సర్వీసులను నడుపుతోంది. జిల్లాలోని వివిధ మండలాలకు వందలాది ప్రత్యేక బస్సులను కేటాయించారు.ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్టాండ్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. రద్దీని నియంత్రించేందుకు పోలీసు బృందాలు కూడా మోహరించాయి.ప్రయాణికుల ఇబ్బందులు, బస్సులు కిక్కిరిసిపోవడంతో వృద్ధులు, చిన్న పిల్లలతో ప్రయాణించే వారు కొంత ఇబ్బంది పడుతున్నా, పండుగ పూట ఊరికి వెళ్తున్నామనే సంతోషం ప్రయాణికుల ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.ప్రైవేట్ వాహనాల సందడి ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేట్ వాహనాలు, ఆటోలు కూడా రద్దీగా ఉన్నాయి. హైవేలపై వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి.సంక్రాంతి పర్వదినం ముగిసే వరకు ఈ రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.

# వైరాలో జరిగిన ముగ్గుల పోటీలకి విశేష స్పందన

- సంతూర్ వారి సౌజన్యంతో
- ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో
- ఉత్సాహంగా సాగిన పోటీలు



**ఖమ్మం – వైరా జనవరి 12 ప్రజా జ్యోతి** వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్, సంతూర్ డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా గాంధీ చౌక్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది.. అత్యధిక సంఖ్యలో 80 మంది మహిళలు విద్యార్థులు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.. సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే విధంగా రంగులతో ముగ్గులు వేశారు.. వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎస్సై పుష్పాల రామారావు హాజరై మాట్లాడుతూ.. సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ అని.. సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు కొనసాగించేందుకై వాటి విశిష్టతను చాటి చెప్పేందుకు ఇటువంటి ముగ్గులు పోటీలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు.. సంతూర్ వారి సహకారంతో ఈ ముగ్గులు పోటీలు నిర్వహించడంతో కొంత ప్రత్యేకతను సంతరించుకుంది.. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సంతూర్ సబ్బును అందిస్తూ.. ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా సాగేందుకు కృషి చేశారు.. ఈ ముగ్గులు పోటీల్లో మొదటి బహుమతి స్వప్న కు ట్రాలీ సూట్ కేసు, రెండో బహుమతి గుడిపుడి లీలావతి కు డిన్నర్ సెట్,మూడో బహుమతి మరో డిన్నర్ సెట్ ను టి.జానకి అందజేశారు .అంతేకాక 10 కన్సలేషన్ బహుమతులను నిర్వాహకులు అందించారు.. డాక్టర్ పెరుమాళ్ళ ఆశాజ్యోతి, దంత వైద్యులు బత్తుల రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఇంద్రాణి లు ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వర రావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకలు శ్రీనివాసరావు ( వాసు)) ఆర్యవైశ్య మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ దారా కృష్ణ, ఆర్యవైశ్య మహిళ విభాగం నాయకులు బొగ్గవరపు సునీత, అనుమోలు కృష్ణకుమారి వాసవి వనిత క్లబ్ మిట్టపల్లి మహాలక్ష్మి ఉపాధ్యక్షులు వనమా జ్యోతి వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు వనమా సూరి రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి రమణ కొల్లా రాంబాబు మిట్టపల్లి నాగేశ్వరరావు కొమిరిశెట్టి శ్రీధర్ కొనతాలపల్లి సుబ్బారావు వనమా చరిష్మా కొప్పురావురీ సుమంత్ ఎంద్రపుడి శంకర్ తెల్లాకుల సందీప్ వేముల కిషోర్ రాయల అన్నపూర్ణ రంగా సింహాద్రి సుగ్గల మాధవి వజినే పల్లి రవి , వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ ఎక్విప్మెంట్ సరఫరా కొరకు టెండర్లు ఆహ్వానం

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాలో గల 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి కళాశాలకు 50 వేల చొప్పున సైన్స్ ల్యాబ్ ఎక్విప్మెంట్ సరఫరా చేయుటకు ఆసక్తి గల బిల్డర్లు జనవరి 17 లోగా టెండర్లు సమర్పించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి బిల్డర్లు ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9948663984 నందు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిపిఐఎం పార్టీల నుండి సిపిఐ పార్టీలో చేరికలు

- మండలంలో పార్టీ ని విస్తరింప చేయాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు




**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** పుటాని తండ గ్రామపంచాయతీకి చెందిన బానోతు నాగేశ్వరరావు, మరియు కోయచిలక గ్రామపంచాయతీకి చెందిన తెరగొర్ల మధు, జంగాల మధు, దరీపతి చందు, మల్లప్ప మహేష్, మరియు కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన సత్తి రాములు పలువురు సిపిఎం పార్టీని వీడి సిపిఐ పార్టీలోకి చేరారు.భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి మండలంలో సిపిఐ కార్యకర్తలు కష్టపడి పార్టీని విస్తరింప చేయాలని సిపిఐ కార్యకర్తలను ఆదేశించారు. ప్రతి గ్రామ గ్రామాన సిపిఐ జెండా ఎగరవేసి రజబ్ అలీ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. 100వ శతాబ్ది ఉత్సవాల్లో కార్యకర్తలు జన సమీకరణను చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు,జిల్లా కార్యదర్శి దండి సురేష్ , సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర బాబు,జిల్లా నాయకులు చింతల రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవ రావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఖమ్మం ఇల్లందు క్రాస్ రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు. ఈ సందర్భంగా వాసుదేవ రావు మాట్లాడుతూ.లేచి నిలబడు,లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగవద్దు" అనే వివేకానంద సందేశాన్ని స్మరించుకుంటూ, యువతలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, దేశభక్తి భావాలు పెంపొందించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.ప్రపంచ సర్వమత సమ్మేళనంలో భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుల మహత్తును వివరించారు.భారతదేశాన్ని తక్కువగా చూసే వారి కళ్ళు తెరిపించిన ఆయన ఆలోచనలు విద్యార్థుల్లో గర్వభావాన్ని నింపాయి అన్నారు.అదేవిధంగా వైరా రోడ్డులోని వీఐహెచ్ఇ సిటీ క్యాంపస్‌లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించి,స్వామివారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్ట్ అఫ్ లివింగ్ ఇంట్యూషన్ ప్రోగ్రాం విద్యార్థులకు స్వామి వివేకానందుల జీవితం,ఆలోచనలు, భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఆయన మహత్తు గురించి అవగాహన కల్పించారు. వీఐహెచ్ఇ గురుదక్షిణ క్యాంపస్, పోలేపల్లి నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడంతో పాటు,వీఐహెచ్ఇ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు.యువతే దేశ భవిష్యత్తు అని నమ్మిన స్వామి వివేకానంద ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బోనాల రామకృష్ణ వీఐహెచ్ఇ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జయంత్ లాల్ పటేల్, కేశవ్ లాల్ పటేల్ ,నున్న రవికుమార్,వెంకటనారాయణ,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా చౌడవరంలో ముగ్గుల పోటీలు



**వేంసూరు జనవరి 12 ప్రజాజ్యోతి:** సంక్రాంతి పండుగ సందర్భంగా చౌడవరం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నల్లెబోయిన అంజమ్మ చిన్నికృష్ణ, ఉపసర్పంచ్ గొర్ల సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండల పరిధిలో బనిగండ్లపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ గ్రామ సర్పంచ్ బలుసుపాటి జయరాజు ఉప సర్పంచ్ వేమిరెడ్డి రామి రెడ్డి ఎన్ఎస్ఎస్ పి ఓ రాంబాబు కళాశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో సర్పంచ్ బలుసుపాటి జయరాజు తో కలిసి తాళ్లూరి అన్నపూర్ణమ్మ అనే లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటిని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు 3000 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారు. ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వటం వల్ల ప్రతి పేదవాడు ఇల్లు కట్టుకునే అవకాశం కలిగిందని అన్నారు. ఇంకా వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇల్లు కూడా మంజూరు అవుతాయని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తారని అన్నారు.అనంతరం లబ్ధిదారురాలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని ఇందిరమ్మ రాజ్యంతో మాకు ఇంటి తోపాటు ఉచిత విద్యుత్తు కూడా ఇచ్చినందుకు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలియజేసి సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యన్నం పిచ్చిరెడ్డి,నాయకులు వేమిరెడ్డి వెంకటరెడ్డి,తాళ్లూరి నాగరాజు,వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాణాల భార్గవ్ మోహన రావు,టైలర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ సౌభాగ్య సంకేతం

# సింధూరం



## విశిష్టత,అవగాహన పరిచయం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భారతీయ సంస్కృతిలో స్త్రీకి గృహలక్ష్మి గా అత్యున్నత స్థానం ఉంది. ఒక వివాహిత స్త్రీ అలంకరణలో సింధూరం అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. నుదుటిన మెరిసే ఎర్రని సింధూరం కేవలం అందానికి చిహ్నం మాత్రమే కాదు, అది ఒక స ంప్రదాయానికి, ఆ చారానికి, శాస్త్రీయ త కు నిలువుటద్దం.



### సాంప్రదాయ మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత

హిందూ ధర్మం ప్రకారం, సింధూరం 'సౌభాగ్యానికి' ప్రతీక. వివాహ సమయంలో వధువు పాపిట వరుడు సింధూరాన్ని ఉంచడం ద్వారా ఆ బంధం పవిత్రం చేయబడుతుంది.సింధూరం ఎరుపు రంగులో ఉంటుంది.ఎరుపు రంగు శక్తికి, పార్వతీ దేవికి సంకేతం. ఇది భర్త యొక్క దీర్ఘాయువును, కుటుంబ క్షేమాన్ని కోరుతూ ధరించే పవిత్ర చిహ్నం.మానవ శరీరంలో భ్రూమధ్యం రెండు కనుబొమ్మల మధ్య,పాపిడి భాగం అత్యంత సున్నితమైనవి. ఆధ్యాత్మికంగా దీనిని 'ఆజ్ఞా చక్రం' అని పిలుస్తారు.ఇక్కడ సింధూరం ధరించడం వల్ల సాత్విక గుణాలు పెరుగుతాయని నమ్మకం.శాస్త్రీయ కోణం సింధూరం ధరించడం వెనుక కేవలం నమ్మకాలు మాత్రమే కాకుండా, అద్భుతమైన ఆరోగ్య రహస్యాలు కూడా ఉన్నాయి.సాంప్రదాయ సింధూరాన్ని పసుపు,సున్నం,పాదరసం మిశ్రమంతో తయారు చేస్తారు.పాదరసం మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది.నుదుటి భాగంలో ఉన్న పిట్యూటరీ గ్రంథిని ఉద్దీపన చేయడం ద్వారా స్త్రీలలో హార్మోన్ల సమతుల్యతను కాపాడటంలో సింధూరం దోహదపడుతుంది.పాపిట భాగంలో సింధూరం ధరించడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఏకాగ్రత పెరుగుతుంది.

### సామాజిక అవగాహన

నేటి ఆధునిక సమాజంలో సింధూరం పట్ల అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. ఇది ఒక మతపరమైన గుర్తుగా మాత్రమే కాకుండా, ఒక స్త్రీ యొక్క బాధ్యతను, గౌరవాన్ని సూచించే గుర్తింపుగా చూడాలి.సహజ సిద్ధమైన సింధూరం: ప్రస్తుత కాలంలో మార్కెట్లో దొరికే రసాయనాలతో కూడిన సింధూరం వల్ల చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.కావున,సహజమైన పసుపు,కుంకుమపువ్వు వంటి పదార్థాలతో చేసిన సింధూరాన్ని వాడటం శ్రేయస్కరం. సింధూరం ధరించిన స్త్రీకి సమాజంలో ప్రత్యేకమైన గౌరవం లభిస్తుంది. ఇది ఆమె వివాహిత అని చెప్పడమే కాకుండా, కుటుంబ వ్యవస్థ పట్ల ఆమెకు ఉన్న అంకితభావాన్ని చాటిచెబుతుంది.సింధూరం అనేది భారతీయ స్త్రీ జీవనశైలిలో ఒక విడదీయలేని భాగం. దీని వెనుక ఉన్న ఆధ్యాత్మిక అర్థాలను,శాస్త్రీయ ప్రయోజనాలను అర్థం చేసుకున్నప్పుడు, ఈ సంప్రదాయం పట్ల గౌరవం మరింత పెరుగుతుంది. తరాలు మారినా,నాగరికత పెరిగినా మన సంస్కృతిలోని ఇటువంటి గొప్ప ఆచారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

– ఖమ్మంజిల్లా ప్రజా జ్యోతి పత్రిక బ్యూరో
అంతోటి శ్రీనివాస్

## శర వేగంగా బౌద్ధక్షేత్రం పనులు పూర్తి చేస్తాం.

- ఎక్కడా కూడ ఆనవాళ్ల ను చెడగొట్టే చర్యలు చేపట్టం.
- పురావస్తు డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్.



**నేలకొండపల్లి, జనవరి 12 ప్రజా జ్యోతి:** బౌద్ధక్షేత్రంలో జరుగుతున్న పనులను అనుకున్న సమయానికి శర వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ పేర్కొన్నారు. స్థానిక బౌద్ధక్షేత్రం వద్ద జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. ఇటీవల పనుల వద్ద బయటపడ్డ మట్టి కుండ ను పరిశీలించి వాటిని బయటకు తీసేందుకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. కుండ లో లభించిన మట్టి ప్రతిమ లను ఇతర వస్తువులను శాఖ ఆధ్వర్యంలో భద్రపరచేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....చరిత్ర కలిగిన బౌద్ధక్షేత్రం వద్ద లభించే వస్తువులను భద్రపరుస్తున్నట్లు తెలిపారు. 'అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనుల వలన ఎక్కడా కూడ ఆనవాళ్లు కు నష్టం లేకుండా తగిన జాగ్రత్తలతో పనులు చేస్తున్నట్లు తెలిపారు. పురాతనంగా ఉన్నట్లుగానే దొరికిన ఆధారాల మేరకు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశాలు నిర్వహించేలా ఉన్న ఆనవాళ్లు...యాగశాలలు అన్ని కూడ అదే రూపంలో నిర్మించనున్నట్లు తెలిపారు. గతంలో పని చేసిన వారి సలహాలు కూడ తీసుకుంటామని పేర్కొన్నారు. ఈపనులను మరో నెల రోజులలో పూర్తి చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మరి కొద్ది రోజులలో మంత్రి శ్రీనివాసరెడ్డి, శాఖ డైరెక్టర్ లు సందర్శించి విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. వారు పరిశీలన అనంతరం వారి అమోదం మేరకు పనులు "వెంటనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ లు నర్సింగ్ నాయర్, శంకర్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా మణులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు...

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా..
- విజేతలకు బహుమతులు అందించి ఎమ్మెల్యే.





**కల్లూరు జనవరి 12 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణ మునిసిపాలిటీలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కమిషనర్ మేడూరి రామచంద్ర రావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా మహిళా మణులకు ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు కల్లూరు మండలం మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా మణులకు కల్లూరు అధికార యంత్రాంగానికి నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అంటేనే రైతన్న పండుగ అని ధాన్యం ధనం సిరి సంపదల హరివిల్లు కుటుంబం అంతా పండుగ వేళలో పతంగుల ఎగరవేత సంస్కృతి సంప్రదాయాల రంగోలీల పోటీలతో ఆటపాటల మేళవింపు కలకలిసిన పండుగ సంక్రాంతి పండుగ అన్నారు. అనంతరం కల్లూరు మార్కెట్ యార్డులో ముత్యాల ముగ్గుల పోటీలో విజేతలను ఎంపిక చేసే న్యాయ నిర్ణయతలుగా చావా శిరీష, బిందు ప్రియ, ఎం. శ్రీదేవిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా విజేతలకు మొదటి బహుమతి బీరువా ను కంచ పోగు అనిత గెలుపొందారు. రెండవ బహుమతి గ్రైండర్, మూడవ బహుమతి ఎలక్ట్రానిక్ కుక్కర్ ను విజేతలకు అందజేశారు. మరియు సంక్రాంతి పండగ సంబరాల్లో మహిళలతో కలిసి పాల్గొని భోగి మంట ఆటపాటల్లో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో కల్లూరు ప్రభుత్వ అధికారులు తహసిల్దార్ పులి సాంబశివుడు, గ్రామ పాలన అభివృద్ధి అధికారి చంద్రశేఖర రావు, సిడిపిఓ నిర్మల జ్యోతి, మున్సిపాలిటీ కమిషనర్ మెదురి రామచంద్రరావు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, రక్షణ శాఖ అధికారి డి. హరిత, అంగన్వాడి సూపర్వైజర్స్ సిబ్బంది, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఆళ్లకుంట నరసింహ రావు, కస్తాల నరేంద్ర,మరియు కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.